విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 29 సెప్టెంబర్ 2024 8 పేజీలు

## నూజివీడును మోడల్ పట్టణంగా

# తీర్చిదిద్దుతా..

### మంత్రి కొలుసు పార్థసారధి

**విశాలాంధ్ర నూజివీడు టౌన్:** నూజివీడు పట్టణాన్ని సుందరీకరణలో మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు పట్టణ శుద్ధీకరణకు నగర వీధులు పరిశుభ్రత కోసం రూ.32 లక్షలతో ఏ.సి.ఈ, కంపెనీ క్రేన్ కొనుగోలు చేసిన క్రెన్‌ను నూజివీడులో మంత్రి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో మంత్రి సమీక్షించారు. పట్టణంలో శానిటేషన్ వర్కర్స్ ఎంతమంది, ఎన్ని ట్రాక్టర్లు, ఎన్ని, వెహికల్స్, ఉన్నాయి, తాత్కాలిక పద్ధతిలో ఎన్ని వాహనాలు, ప్రభుత్వ వాహనాలు,ఎన్నివున్నాయి. వాటి కాంట్రాక్ట్ దారుల వివరాలు, శానిటేషన్ వర్కర్స్ ఔట్సోర్సింగ్, పద్ధతిలో ఎంత మంది, రెగ్యులర్‌గా ఎంత మంది పని చేస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ప్రతిరోజు పారిశుధ్య పనులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా ఉదయమే పారిశుధ్య కార్మికులు శుభ్రం చేయాలన్నారు. డ్రైన్లలో పూడిక తీసి, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నిర్మూలనకు ఎప్పటికప్పుడు పాగింగ్ చేయాలన్నారు. అందరూ కలిసి అంకితభావంతో పట్టణ అభివృద్ధి కోసం పని చేయాలని ఆదేశించారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ మెస్త్రీలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని దాన్ని సరిజేసుకొని నిబద్ధతతో పనిచేయాలని, లేని పక్షములో చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. పట్టణంలో శానిటేషన్ విషయంలో ఏమాత్రం అలసత్యం చేసిన ఉపేక్షించేసిలేదన్నారు. మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా నిబద్ధతతో పని చేసి పట్టణ అభివృద్ధికి, పట్టణ సుందరీకరణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిదులు, కౌన్సిలర్లు, తెలుగుదేశం నాయకులు,సి.ఎచ్,. దుర్గాప్రసాద్, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

5లో

## కళాకారులను ఆదుకోవాలి

6లో

## భగత్‌సింగ్ ఆశయసాధనకు

# యువత ఉద్యమించాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

**విశాలాంధ్ర- తణుకు:** స్వాతంత్ర్య సముపార్జనతో పాటు సోషలిస్టు సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడిన విప్లవ యోధుడు భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా శనివారం తణుకు కామ్రేడ్ వంక సత్యనారాయణ సురాజ్య భవన్ లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బ్రిటిషు పాలన అంతం కావాలని, స్వతంత్ర భారత దేశంలో కుల, మతాల కతీతంగా ధనిక, పేద తేడాలేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమించి 23 ఏళ్ల అతి చిన్న ప్రాయంలోనే తన ప్రాణాలను ఉరి కంబానికర్పించిన ధన్యజీవి భగత్ సింగ్ అన్నారు. దేశంలో బీజేపీ పాలనలో పెచ్చుమీరుతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా మతసామరస్య సాధనకు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని భీమారావు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి,సిపిఐ నాయకులు డివిఎన్ హనుమంతరావు, బండి సత్యనారాయణ,గుబ్బల వెంకటేశ్వరరావు, నూనె రాధాకృష్ణ,ఉప్పాటి జార్జి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి సీపీఐని

# పటిష్టం చేయాలి : మన్నవ

**విశాలాంధ్ర చింతలపూడి:** గ్రామస్థాయి నుంచి సీపీఐ నిర్మాణాన్ని పటిష్టం చేయడం కోసం గ్రామ శాఖ నిర్మాణం ఎంతో అవసరమని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. ఎర్రగుంటపల్లి గ్రామ శాఖ సమావేశం జంగా రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ గ్రామ శాఖ పటిష్ట నిర్మాణం కోసం ప్రతినెల సమావేశం జరపాలని, గ్రామంలో యువజన, మహిళ, వ్యవసాయ

▶మిగతా 2లో..

## ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు : డీఎస్పీ

**విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :** కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులు స్నేహ పూరిత వాతావరణంలో విద్యాభ్యాసం పూర్తి చేయాలని ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ హితవు పలికారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, మహిళా ఎస్సై కాంతి ప్రియ ఏలూరు సిఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్, సోషల్ మీడియా వలన జరిగే అనర్ధాలను

▶మిగతా 2లో..

## కోర్టు కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి : కలెక్టర్

**విశాలాంధ్ర ప్రతినిధి ఏలూరు:** జిల్లాలో రెవెన్యూ పరంగా కోర్టు కేసులను తక్షణ పరిష్కారానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజనల్ అదికారులు, మండల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లతో రెవెన్యూకు సంబంధించి పెండింగ్ కోర్టు కేసులు, ఫ్రీ హెూల్డ్ ల్యాండ్, ఇటీవల వచ్చిన వరద నష్టానికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహశీల్దార్లు రిట్ పిటీషన్ డైరెక్షన్, కోర్టుధిక్కారణ కేసులు, డాక్యుమెంట్

మేనేజ్ మెంట్, ఇంప్లిమెంటేషన్ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. కోర్టు కేసులు స్టేజివారీ రిపోర్టుల నివేదికను కలెక్టరేట్‌కు అందజేయాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఫ్రీ హోల్డ్ ల్యాండ్ కింద ఇచ్చిన భూములను వెరిఫికేషన్ చేసి నివేదికను సమర్పించాలన్నారు.ఇటీవల జిల్లాలో వరదలు కారణంగా నష్టానికి సంబంధించి పూర్తి

▶మిగతా 2లో..

## పటిష్టం చేయాలి : మన్నవ

**(1వ పేజీ తరువాయి)** కార్మిక సంఘం, రైతు సంఘం, ఈ ప్రజా సంఘాలను నిర్మాణం చేసుకొని గ్రామంలో ఉన్నటువంటి స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కొరకు గ్రామస్థాయిలో ఆందోళనలు చేసి అవి పరిష్కార మయ్యేం తవరకు పోరాడాలని సభ్యులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం ఆంధ్రరాష్ట్ర సమస్యలపై పట్టించు కోవడం లేదని, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, వెనకబడిన జిల్లాల ప్యాకేజీ, తదితర అంశాలపై ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరం అన్నారు. గత మూడు సంవత్సరా లుగా విశాఖపట్నం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపలేదని ఏదో ఒక మార్గాన దాన్ని అమలు చేయాలని కేంద్రం చూస్తుంటే రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో విఫలం చెందారన్నారు. సమావేశ ప్రారంభానికి ముందు గ్రామ కార్యదర్శి పుల్లూరు సోమశేఖర్ ఇటీవల చనిపోయిన వామపక్ష మేధావి సీతారాం ఏచూరి మృతికి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ శాఖా సమావేశంలో మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు, శాఖ సభ్యులు ఆరేపల్లి సుబ్బారావు, రానుబోయిన శ్రీను, మావూరి ముత్తారెడ్డి, మావూరు సత్యనారాయణ రెడ్డి,కొల్లివీర వెంకటరెడ్డి, శ్రీరంగ నిలయం మాధవరావు, పాల్గొన్నారు.

## వేగవంతం చేయాలి : కలెక్టర్

**(1వ పేజీ తరువాయి)** నివేదికను త్వరితగతిన కలెక్టరేట్‌కు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు కారణంగా జిల్లా రెవిన్యూ యంత్రాంగం చిత్తశుద్ధితో రేయి,పగలు విధులు నిర్వహించారని మరి ముఖ్యంగా ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె ఖాజావలి వారి పరిధిలోని కైకలూరు, కొల్లేరులో వచ్చిన వరద, నూజివీడు ఆర్డీవో వై భవానీశంకరి నూజివిడు వరదను ఎదుర్కొనడంలో వీరి ఇరు వురు మంచి పనితీ రును కనబరిచార న్నారు. వరదల సహాయక చర్యల్లో రెవిన్యూ యంత్రాం గంతో పాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ఇతర శాఖల అధికారులు, సిబ్బం దిని కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో డిఆర్ఓ డి. పుష్పమణి, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **SIRIVERI VENKATA LAKSHMI (New Name), W/O RAMBABU,** Previously Called **JILLURI VENKATA LAKSHMI (Old Name),** Resident of D.No: 1-22, Paturu, Thokalapalli Village, Nidamarru Mandal, Eluru Dt., Andhra Pradesh, Pin:534406. I have changed my name from **JILLURI VENKATA LAKSHMI (Old Name)** To **SIRIVERI VENKATA LAKSHMI (New Name)** for all practical purposes.

**SIR C R REDDY COLLEGE OF ENGINEERING**

Vatluru, Eluru-534007, W.G.Dist., Phone : 08812 - 230840, 230565

(Approved by AICTE)

**SPOT & MANAGEMENT QUOTA ADMISSION:- 2024 -- 25 M B A**

Vacancies arised in the following branche due to non-reporting of candidates and subsequent institutional sliding as per APSCHE guidlines.

**M B A**

Institute SPOT ADMISSIONS will be held on.30.09.2024 (Monday) at 10:00 AM. Interested candidates may attend with all original certificates.Tution fee is as per APHER& MC, and vacancies will be filled as per APSCHE guidelines.

**PRINCIPAL**

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి : సీఐ

**విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :** ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారణకు సహకరించాలని ఏలూరు ట్రాఫిక్ సీఐ కే. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అదేవిధంగా నేరాలు నియంత్రించడంతో పాటు ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదాలు సంభవించ కుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో క్యూఆర్ కోడ్ తో కూడిన కార్డులను ఆటోలలో ప్రదర్శించనున్నట్లు వివరించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు, వారి యొక్క సిబ్బందితో స్థానిక అమీనా పేటలోశ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లతో రోడ్డు ప్రమాదాల నివారణ, నేర నియంత్రనే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు, రాత్రి వేళలో జరిగే నేరాల నియంత్రణకు సంబంధించి ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన పెంచుకొని పాటించాలని సూచించారు. వివియన్ గ్లోబల్ టెక్నాలజీస్ టీం ద్వారా రూపొందించబడిన అత్యాధునిక క్యూఆర్ కోడ్ ను నగరంలో ఉన్న ప్రతి ఒక్క వాహనానికి క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ స్కాన్

చేసిన వెంటనే సదరు ఆటో యజమాని వివరాలు, చిరునామా, ఆటో ఏ స్టాండ్ వద్ద ఉంటుందనే వివరాలు, ఫోన్ నెంబరు, ఆధార్ నెంబర్లను తెలియజేసే విధంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తయారు చేయడం జరిగిందన్నారు. అందువల్ల ఈ క్యూఆర్ కోడ్ కార్డులను ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ఆటోలో కనిపించే విధముగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలు ఆటోలలో ప్రయాణించే సమయంలో క్యూఆర్ కోడ్ ఫోటో తీసి సంబంధిత రక్త బంధువులకు పంపితే ఆటో మూమెంట్ జిపిఆర్ఎస్ సిస్టం ద్వారా గమనాన్ని తెలియ చేస్తుందని సీఐ శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తో పాటు ఎస్ఐ రంగా రావు, ఆర్ఎస్ఐ అమరేశ్వర రావు, శానం రమేష్ బాబు, ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను సాదిద్దాం

**విశాలాంధ్ర- నూజివీడుటౌన్:** భగత్ సింగ్ జయంతి పురస్కరించుకుని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ ఆశయాలను సాదిద్దాం అంటూ విద్యార్థినులు నినాదాలు చేశారు. పాఠశాల నుంచి చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ మీదుగా ఎస్ ఆర్ ఆర్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు శివకుమార్, నూజివీడు పట్టణ కార్యదర్శి ఆకాష్, రాజేష్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిని కలసిన రాజనాల

**విశాలాంధ్ర- ఏలూరు :** తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్యాలువతో సన్మానించి అభినందలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రజా సంక్షేమానికి కృషి చేయ డం గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజ యం సాధించి అధికారం చేపట్టేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తామని రాజనాల స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వైయస్.షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకే తనం ఎగుర వేస్తామన్నారు.

## జీవితాలు నాశనం చేసుకోవద్దు

(1వ పేజీ తరువాయి)

గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీడీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ అనేది ఒక సామాజిక రుగ్మతగా తయారయిందని చదువుకునే రోజుల్లో ఏదో సరదాగా చేసే ర్యాగింగ్ వల్ల ఎదుటివారి మనోభావాలకు భంగం కలిగి ఎంతో మనోవేదన చెందుతూ కొన్ని సందర్భాలలో ఆత్మహత్యలు చేసుకున్న విషయాలను గమనించాలని సూచించారు. వీటన్నిటిని పరిగణలో తీసుకున్న ప్రభుత్వాలు ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందన్నారు. ఏదైనా పోలీస్ కేసులలో ఉంటే విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తు అంధకారం అవుతుందని విదేశాల ప్రయాణాలకుగాని, పాస్పోర్ట్ వెరిఫికేషన్ గాని ఆటంకాలుగా ఏర్పడతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయ సాధనకై చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరగాళ్లు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు గాలం వేసే సంస్థలు ఎక్కువయ్యాయని, ఆన్లైన్లో వీరిచ్చే ప్రకటనలకు మోసపో కుండా నిరుద్యోగులు వెబ్సైట్ చిరునామా తనిఖీ చేసుకోవా లన్నారు. ఆన్లైన్ లో లోన్లు తీసుకుని డబ్బులు కట్టినప్పటికి ఇంకా డబ్బులు కట్టాలని బెదిరింపు కాల్స్, అసభ్య పదజాలంతో ఫోన్ చేయడం, మేసెజ్లు పెట్టే వారిపై సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మనకు పరిచయస్తులే ఫేస్ బుక్ ద్వారా వేధింపులకు పాల్పడటం ఇటీవల ఎక్కువయ్యాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు తోడ్పాటు

**విశాలాంధ్ర-టి నరసాపురం:** రైతుల సంక్షేమమే సహకార సంఘాలు ఏర్పాటు చేసినట్లు మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు తెలిపారు. మండలంలోని కె జగ్గవరం సహకార సంఘం మహాజన సభ పర్సన్ ఇంచార్జ్ టి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సిఇఓ తనగాల వీరవెంకయ్య సహకార సంఘం వ్యాపార లావాదేవీలు చదివి వినిపించారు. చలపతిరావు మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినపుడే సంఘం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సంఘం నిర్వహిస్తున్న వ్యాపారాలు రైతులకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలన్నారు. ఎరువుల విక్రయాల విషయంలో రైతులకు పారదర్శకంగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ మాజీ అధ్యక్షులు, చైర్మన్ డైరెక్టర్‌ల సహకారంతో సంఘ అబివృద్ధికి కృషి చేస్తాన న్నారు. మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి మధు, మాజీ అధ్యక్షులు బొంతు సత్యనారాయణ, కేతవరం పంచాయతీ ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహన రావు, వెలిది నాగబాబు, లింగారెడ్డి శ్రీను, ఘంటా సతీష్, వెలిది గంగాధర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి

**విశాలాంధ్ర మండవల్లి:** మూఢాచారాలు,అస్పృశ్యత పై కవిత్వం అనే ఆయుధంతో తిరగబడ్డ మహోన్నత వ్యక్తి నవయుగ కవిచక్రవర్తి,కవికోకిల, పద్మభూషణ్ గుర్రం జాషువా చేసిన సాహిత్య కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి కార్యవర్గ సభ్యులు కె.శాంతరాజు,పాగోలు అభిష, సామాజిక కార్యకర్తలు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.విజయకు మార్,ఎల్.ఎస్.భాస్కరరావు తదితరులు అన్నారు.గుర్రం జాషువా129వ జయంతి సందర్భంగా స్థానిక సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి వారి ఆధ్వర్యంలో శనివారం గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగం రాసుకునక ముందు రోజుల్లో మనిషిని మనిషి కించపరిచి అసహ్యించుకొని ఊడిగింపు చేయించుకుని అదఃపాతాళానికి తొక్కే రోజుల్లో ఆనాటి సమాజంలోని అస్పృశ్యత, మూఢాచారాలపై జీవితాంతం తిరగబడ్డాడు. చిత్కారాలు ఎదురైనచోటే సత్కారాలు పొందారు.తన జీవితంలో ఎదురైన సంఘటనలకు చక్కని సాహిత్యాన్ని జోడించి పుస్తకాల మలిచి అనేక గ్రంథాలను రచించారు.చదువు పోరాడు అన్న అంబేద్కర్ మాటలను జీవితంలో నిజంచేసి నిరూపించిన మహాకవి అభ్యుదయ వాది జాషువా అన్నారు. తన జీవి తకాలంలో ఎన్నో బిరుదులు పురస్కారాలు అందుకున్నారు.కవి విశారద,కవి కోకిల,కవి దిగ్గజం,పద్మభూషణ,కళాప్రపూర్ణ,నవయుగ కవి చక్రవర్తి,మధుర శ్రీనాథ తదితర బిరుదులు అందుకున్నారు. ఈ కార్యక్రమమంలో కొండపల్లి రవి వరప్రసాద్,గోరింక గాంధీ,కోట విప్లవ వరప్రసాద్,గుడివాడ విజయ గణేష్ పాల్గొన్నారు.

## కాలువలను ప్రక్షాళన చేయండి : వెంకట్రావు

**విశాలాంధ్ర- ఉండి:** ఉండి మండలంలో మహదేవపట్నం గ్రామం ఉత్తర పాలెం కాలనీలో కాలువలను పూడిక తీసి ప్రక్షాళన చేయాలని సిపిఐ ఉండి నియోజకవర్గ కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉత్తర పాలెం కాలనీ కాలువలను, చెరువులను సీపీఐ బృందం సందర్శించింది. కలిశెట్టి వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ ఉత్తరపాలెం కాలనీలో వేగేశ్న సీతారామరాజు చెరువు గాజుల యేసు అనే వ్యక్తి లీజుకు తీసుకుని చెరువు తవ్వి చెరువు పక్కన గల కాలనీ నుంచి మురికి నీరు వెళ్లే కాలువను మట్టితో పూడ్చి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. కాలువ పూర్తిగా మట్టితో కప్పబడి ఉన్న కారణంగా మురుగునీరు, వర్షపు నీరు పారుదలకు అవకాశం లేకపోవ డంతో నీరు నిల్వ ఉండి కాలనీ మొత్తం మునిగిపోయిందన్నారు. ఇళ్లలోకి నీరు చేరడంతో, నీరు నిల్వ ఉన్న కారణంగా దోమలు ప్రబలి, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని విమర్శించారు. సమస్య ను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన

పెడ చెవిని పెట్టారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఉత్తర పాలెం కాలనీ సమస్యలను పరిష్కరించాలన్నారు. సిపిఐ మహాదేవపట్నం కార్యదర్శి కోన గొల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఉండి నియోజకవర్గ కార్యదర్శి తమరని శ్రీనివాస్, కాలనీవాసులు పంపన అరుణ, కేత లక్ష్మి,కేత గొల్లమ్మ,వీరవల్లి రత్నం,వీరవల్లి శ్రీను,పంపన సత్యనారాయణ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే చంద్రబాబు లక్ష్యం

విశాలాంధ్ర - పాలకొల్లు: గ్రామాల అభివృద్దే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని దొడ్డ శ్రీనివాస్ తెలిపారు.పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయతీలో శనివారం స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.టిడిపి సీనియర్ నేత,మాజీ సర్పంచ్ దొడ్డా శ్రీనివాసరావు(ఏడుకొండలు) ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,చెత్తను వృధాగా పడేయకుండా వ్యవసాయానికి ఎరువుగా వినియోగించి అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల చిన్న,గ్రేడ్ 5 కార్యదర్శి వేదాల పవన్, అంబటి శేషగిరి, జక్కంపూడి రాంబాబు,దిండి లక్ష్మణయాదవ్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామికి కలెక్టర్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర భీమవరం: శనివారం భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వెంకటేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ చదలవాద నాగరాణి వారి తల్లిదండ్రులు బంధువులతో కలిసి దర్శించుకున్నారు. తొలుత వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య జిల్లా కలెక్టర్ చదలవాద నాగరాణికి ఆలయ కమిటీ పాలకవర్గం అంతరాలయంలోనికి తోడ్కొని వెళ్లగా,ఆలయ అర్చకులు జిల్లాకలెక్టర్ చదలవాద నాగరాణి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం మండపంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు జిల్లా కలెక్టర్కు శాలువను కప్పగా, ఆలయ ప్రధాన అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. నడింపల్లి బంగార్రాజు ఆలయానికి రూ.5 లక్షల విలువ కలిగిన పుంగనూరు జాతి ఆవు, దూడను బహూకరించగా, ఆవు,దూడలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వాటిని ఆలయ గోశాలకు శాస్త్రోక్తంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడింపల్లి బంగారు రాజు, దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు,సెక్రటరీ కుక్కల బాల,కమిటీ సభ్యులు చెరుకువాడ రంగ సాయి, ఎస్.రామారావు, జ్ఞానపాటి మధుసూదన్ రావు, కడలి వెంకటేశ్వరరావు, అల్లం రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర పెంటపాడు: పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరచడంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ పోటీలకు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు హాజరవ్వగా,వారిలో 10 మంది విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.అండర్-14 వాలీబాల్ విభాగం నందు ముగ్గురు బాలికలు,అండర్-17 వాలీబాల్ నందు 6 మంది బాలికలు,అండర్-17 బాలుర వాలీబాల్ విభాగంలో ఒక బాలుడు ఎంపిక కాబడ్డారు.అదేవిధంగా అండర్- 14 కబడ్డీ విభాగం నందు ఒక బాలుడు జిల్లా స్థాయికి ఎన్నిక కావడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారిపాటి రాజేష్ ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.దిలీప్, ఎం పోసియ్యలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిపై పరిశోధనలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లింగపాలెం: ఏలూరు జిల్లా లింగపాలెం మండలం భోగోలులో కిడ్నీ వ్యాధి ప్రబలుతుండటంతో దీనిపై పరిశోధనలు జరిపిస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ హామీ ఇచ్చారు. ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన ముగ్గురు కిడ్నీ వ్యాధితో మృతి చెందటం,ఈ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇటీవల జేసురాజు(35) మృతి చెందగా, కొద్దికాలం క్రితం నత్తా కౌసల్య(60) గద్దం సత్యం(75)ఈవ్యాధి వల్ల మృతి చెందారు.వీరి మృతి తో పాటు గ్రామంలో మరో 23 మంది కిడ్నీ వ్యాధితో ప్రస్తుతం బాధపడు తుండటంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. వ్యాధి సోకటానికి గల కారణాలు తెలియకపోవడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. మద్యపానం అలవాట్లు లేని వారు సైతం కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారు. వ్యాధి ప్రబలటానికి గల కారణాలు అంతు పట్టకపోవడంతో ప్రజల్లో రోజురోజుకీ ఆందోళన ఎక్కువవుతుంది. ఇటీవల ఈ వ్యాధి వల్ల మృతి చెందిన సంఘటనలతోఎమ్మెల్యే స్పందించి చర్యలు చేపట్టారు. గ్రామంలో పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే సొంగ.రోషన్ కుమార్ గ్రామానికి వచ్చి పరిశీలన చేశారు.ముందుగా ఎమ్మెల్యే ధర్మాజీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టరు, వైద్య సిబ్బందిని వివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే భోగోలులో ప్రత్యేక వైద్య శిబిరం పెట్టించారు.ఈ శిబిరంకు వెళ్లిన ఎమ్మెల్యే వ్యాధిపై స్థానిక ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధి సోకటానికి గల కారణాలపై పరిశోధనలు జరిపిస్తామని రోగులకు సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకుని వ్యాధి బారిన పడిన వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ధర్మాజీగూడెం వైద్యాధికారి ప్రీతి మాట్లాడుతూ భోగోలులో కిడ్నీ వ్యాధిగ్రస్తుల వివరాలను, గ్రామంలోని పరిస్థితులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి నివేదిక రూపంలో అందిస్తున్నామని తెలిపారు.

## జాషువా ఒక వ్యక్తి కాదు శక్తి

విశాలాంధ్ర -భీమవరం: గుర్రం జాషువా ఒక వ్యక్తి కాదని ఒక శక్తని ఆర్థిక అసమానతలను రూపుమాపటానికి శక్తి వంతన లేకుండా ఎంతో కృషి చేశారని అరసం జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారామ ప్రసాద్, కళారంజని అధ్యక్షులు దాశరధి శ్రీనివాస్ అన్నారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో శనివారం గుర్రం జాషువా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత నిరుపేద కుటుంబంలో జన్మించిన జాషువా ఆనాటి పరిస్థితులను అవగతం చేసుకొని ఈ సమాజాన్ని సమానత్వంతో ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉన్నత వర్గాల ను తన యొక్క పదునైన భావాలతో అందరిని బేధాభిప్రాయం లేకుండా కలుపుకొని వెళ్లటంలో ఒక గొప్ప కవిగా పేరుపొందారని అన్నారు ఆయన రాసిన కవితలు నాటకాలు కథలు పద్యాలు నేటికీ ఎంతో ఉన్నతంగా ఉన్నాయని ఆయన రాసిన పద్యాలు సత్య హరిచంద్ర నాటకంలో వినిపిస్తున్నారని అన్నారు. దళితులను చిన్న చూపు చూస్తున్న ఆ రోజుల్లోనే దళితులకు ఉన్నత స్థానం కల్పించడం కోసం ఆయన చేసిన కృషి మరువరానిదని వారన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజా కళాకారులు ఖాన్ భాష, న్యాయవాది ఎం.శ్రీనివాసరావు, జి.వెంకటే శ్వరరావు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో నిరుద్యోగ సమస్యపై పోరాటం

విశాలాంధ్ర చింతలపూడి: భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్యపై పోరాడాలని అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి గత పది సంవత్సరాలుగా అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి వంద రోజులు కావస్తున్నా నిరుద్యోగ సమస్య ప్రస్తావన లేదని, ఉన్న ఉద్యోగాలను ప్రైవేటీకరణ పేరుతో తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 50 వేల పోస్టులను భర్తీ చేయాలని, గ్రూప్ 1 గ్రూప్ 2 బ్యాక్లాగ్ పోస్టుల గురించి రాష్ట్ర ప్రభుత్వ ఏమాత్రం ఆలోచన చేయట్లేదని విమర్శించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలని, విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం యువత ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తొర్లపాటి బాబు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటాలకు ముందుం డాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టి అంబేద్కర్, తంగెళ్ళమూడి రాజేష్, కుమారస్వామి, రవి,హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

## లడ్డుపై రాద్ధాంతం దురదృష్టకరం : ప్రతాప్

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి లడ్డుపై రాద్ధాంతం చేయడం దురదృష్టకరమని మాజీ శాసన సభ్యులు ప్రతాప్ అప్పారావు అన్నారు. వైసీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం స్థానిక వెంకటేశ్వర స్వామి కోవెలలో ప్రతాప్ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరు పతి లడ్డులో జంతువు కొవ్వులు కలిసినట్లు చెప్పడం హాస్యాస్పదమన్నారు. తప్పు జరిగితే వెంకటేశ్వర స్వామి శిక్షిస్తారన్నారు.

## అర్బన్ మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్రనరసాపురం: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో శనివారం పట్టణ బస్ స్టాప్ ఆవరణలో ఏర్పాటుచేసిన అర్బన్ మార్కెట్ను నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ఎదిగి వ్యాపారాలు చేస్తూ కుటుంబాలకు అండగా నిలబడటం మంచి పరిణామం అన్నారు. మహిళలు ఈ ఉత్పత్తులను సద్వినియోగం చేసు కోవాలని నాయకర్ పిలుపు నిచ్చారు. టీడీపీ ఇన్చార్జి రామ రాజు, కొత్తపల్లి నాని, బీజేపీ ఇన్చార్జి మేకల సతీష్, జనసేన పార్టీ వీరమహిళలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి

విశాలాంధ్ర - గణపవరం: గృహ నిర్మాణ లబ్ధిదారులు వచ్చే ఏడాది మార్చి 31 లోపు గృహ నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందించే రుణం లబ్ధిదారులు ఖాతాలో పడతాయని తాడేపల్లిగూడెం హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ కె వి ఎస్ ఎస్ ప్రసాద్ అన్నారు. శనివారం గణపవరం మండలం పిప్పర గ్రామ లో ఉన్న లేఅవుట్ నందు 'మన ఇల్లు మన గౌరవం' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హౌసింగ్ డిఇ మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులు హౌసింగ్ నిర్మాణం పూర్తి చేయాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రుణం వెనక్కి వెళ్లే అవకాశం ఉందని గ్రామాల్లో ఉన్న హౌసింగ్ లబ్దారులకు ప్రతి గ్రామంలో అధికారులు లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి వారికి ఈ విషయాలు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సదస్సులో గణపవరం హౌసింగ్ ఏ ఇ కె కిరణ్ కుమార్, పిప్పర గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, లేవుట్ అధికారులు, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు వెలుగు అధికారులు గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వైద్యులు

విశాలాంధ్ర- లింగపాలెం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు సమ్మెను విరమించి విధుల్లో చేరారు. ఈ నెల 17 నుంచి సమ్మె చేస్తున్న వైద్యులు సమ్మెను విరమించారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సానుకూలంగా ఉండటంతో సమ్మెను విరమించినట్లు వైద్యులు తెలిపారు. లింగపాలెం మండలంలోని ధర్మాజీగూడెం, లింగపాలెం,కే. గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు విధుల్లో చేరారు.

## వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-లింగపాలెం: వైఎస్ఆర్సీపి పిలుపుమేరకు ఈ పార్టీ నాయకులు కార్యకర్తలు లింగపాలెం మండలంలోని హిందూ దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. లింగపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పార్టీ నాయకులు మునునూరు వెంకటేశ్వరరావు, కొరారు మోహన్,సొంగ సందీప్, ప్రభాకర్ రెడ్డి, హేమలత తదితరులు పాల్గొన్నారు.లడ్డు వివాదంలో న్యాయం జరగాలని, వైసిపి అధినాయకుడు జగన్ పై అధికార పార్టీ చేస్తున్న అవాస్తవాలను ప్రజలకు తెలియా లని వీరు పూజలు చేశారు.

## ప్రాణాలర్పించిన ధృవతార భగత్ సింగ్ : జంపన

**విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం:** దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికంబమెక్కిన ధృవతార షహీద్ సర్దార్ భగత్ సింగ్ అని సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు అన్నారు. భగత్ సింగ్ 117 జయంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సిపిఐ ,ఎఐవైఎఫ్ ,ఏఐటీయూసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి రమణ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి అశ్వారావుపేట రోడ్డులోని భగత్‌సింగ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ భగత్ సింగ్ విగ్రహానికి అఖిల భారత యువజన సమాఖ్య మండల కార్యదర్శి తాళ్లూరి నాగరాజు, బొడ్డు భార్గవ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కూనపాముల విగ్నేష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ భగత్ సింగ్ వంటి మహోన్నత ఆదర్శప్రాయుని స్ఫూర్తిని నేటి యువత స్మరించుకుంటేచాలదని, ఆ స్ఫూర్తితో అవినీతి మతోన్మాదం ఆశ్రిత పక్షపాతంతో నిండిపోయిన మన పాలకుల ఉచ్చులో నుంచి యువతను బయట పడవేయ కుంటే దేశం మరో వందేళ్లు వెనక్కి పోతుందేమోనన్న ఆందోళన కలిగిస్తుందన్నారు. అందరికీ విద్య ఉపాధి తక్షణ కర్తవ్యంగా ఉంటూనే దేశ సంపదను ప్రజలందరికీ చెందేలా ఊవెత్తున ఉద్యమించడమే భగత్ సింగ్ లాంటి విప్లవ కిశోరాలకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుంచే వసంతరావు, మండల నాయకులు గోలిమే బాల యేసు,ఏఐటియుసి నాయకులు బొక్క శ్రీనివాస్, చిల్లంతుల రాజుల శ్రీను ,కొత్తూరు నాగేశ్వరరావు ,ఇంగుర్తి నాగరాజు , పొడదోలు రమణ, డోల రామకృష్ణ, ముప్పిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## మహాకవి గుర్రం జాషువా

**విశాలాంధ్ర- ఏలూరు :** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ప్రజల మనసులు గెలుచుకున్న మహాకవి గుర్రం జాషువా అని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ డెవల ప్మెంట్ కమిటీ చైర్మన్ మేతర అజయ్ బాబు కొనియాడారు. శనివారంఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నవయుగ చక్రవర్తి, కవి కోకిల, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు ఎం.అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అజయ్ బాబు, సాహితీ మండలి ప్రధాన కార్యదర్శి పుల్లబొట్ల పురుషోత్తమరావు పాల్గొని ఆయన చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ బివి.సుబ్బారావు, మెల్లిపాక వెంక న్న, లైబ్రరీన్ సందీప్, అస్లాం భాష, దుర్గ, తోటకూర రవి, ఝాన్సీ, లక్ష్మి, ప్రసన్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రీమంతాలు...

**విశాలాంధ్ర- ఉంగుటూరు:** గర్భిణులు అందరూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని రక్తహీనత లేకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని ఉంగుటూరు ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ అన్నారు. ఉంగుటూరు గ్రామపంచాయతీ కమ్యూనిటీ హాలులో శనివారం పోషకాహార మాసోత్స వాల్లో పదిమంది గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు చేశారు. గ్రామ సర్పంచ్ బండారు సింధు మధుబాబు, అంగనవాడీ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, శారదా దేవి, ఐకెపి సీసీ లక్ష్మీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు కలెక్టర్ తనిఖీ

**విశాలాంధ్ర ప్రతినిధి ఏలూరు:** కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్లను, ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో కలెక్టరేట్ ఉద్యోగుల విధులకు సంబంధించిన అంశాలను ఆయా సెక్షన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు.పక్కాగా రికార్డులను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్బంగా ఎస్టాబ్లిస్మెంట్, ల్యాండ్ అండ్ రెవిన్యూ, ప్రోటోకాల్ ఎన్నికలు, కో-ఆర్డినేషన్, తదితర విభాగాలను పరిశీలించారు. ఆయా సెక్షన్ల పరిశీలన సమయంలో అక్కడవున్న ఉద్యోగులను సమస్యలు ఏమైన ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు .రికార్డ్ రూమ్స్‌ను పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రికార్డు రూంను నిర్వహించాలన్నారు. మంచినీటి సరఫరా, వాష్ రూంల నిర్వహణ తీరును ఆరా తీశారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని డ్వామా ఆఫీస్ పక్కన ఉన్న సత్య సాయి వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి ఇందుకు సంబంధించిన మరమ్మతులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. కలెక్టరేట్లో ఉన్న క్యాంటీన్ ను ఆమె పరిశీలించారు. కలెక్టరేట్ , కలెక్టరేట్ ప్రాంగణంలోవున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలాగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డి. పుష్పమణి, ఆర్డీవో ఎన్ఎస్ కె. ఖాజావలి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిసివో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, మున్సిపల్ కమీషనరు ఎన్. భానూప్రతాప్ వున్నారు.

## ఆత్మ గౌరవంతో ముందుకుసాగాలి : విజయకుమార్

**విశాలాంధ్ర -భీమవరం:** సమాజంలో అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో తల ఎత్తుకొని అభివృద్ధి పథంలో ముందువు సాగాలని కవి, రంగస్థల కళాకారుడు డాక్టర్ పెంకి విజయకుమార్ అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్ డే వేడుకలు, గుఱ్ఱం జాషువా జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, ప్రేమ, కరుణ వంటి మానవీయ విలువలు గుఱ్ఱం జాషువా రచనల్లో ఉన్నాయని యువత వాటి ప్రేరణతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన మాట్లాడుతూ యువత నైపుణలు సాధించి శక్తి మంతమైనప్పుడే దేశం అగ్ర గామిగా ప్రగతి సాధిస్తుందని, మహాకవి జాషువా జీవితం యువ తరానికి స్ఫూర్తిదాయకమని వాటిని ఆచరించాలని సూచించారు. తొలుత గుఱ్ఱం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన సీనియర్ విద్యార్ధులకు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. అనంతరం ముఖ్య అతిధిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు హెడ్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ పి.అరవింద్ స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, డి.నరసింహారావు, జి.ఉమామహేశ్వరి, డి.సత్యనారాయణ, పి.అమూల్యమ రావు, ఇ.సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఫిట్టర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లకు పదోన్నతులు కల్పించాలి

**విశాలాంధ్ర ఏలూరు:** ఏలూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ముగ్గురు పిట్టర్లు,ఇద్దరు వర్కు ఇన్స్పెక్టర్‌లకు వార్డ్ ఎమినిటి సెక్రటరీస్‌గా ఉన్న పోస్టులను రద్దుచేసి నగరపాలక సంస్థలోనే పదోన్నతి కల్పించి పోస్టులు మంజూరు చేయాలని, రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీలను మున్సిపల్ కమిషనర్‌కు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు అందజేసినట్లు ఏ.ఐ.టి.యు.సి ఏలూరు ఏరియా కార్యదర్శి,ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు తెలిపారు. నగరపాలక సంస్థలో పిట్టర్లుగా పనిచేస్తున్న బి నారాయణరావు, సిహెచ్ హరినాథ్ బాబు,నారా శ్రీనివా సరావులకు ట్యాప్ ఇన్స్పెక్టర్ లుగా ప్రమోషన్ ఇవ్వాలని ఆయన కమిషనర్‌ను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కోరారు. వర్క్ ఇన్స్పెక్టర్లు లావేటి రవికృష్ణ,బి మహేష్ లకు ఏ ఇ పోస్టులు కొరకు రాజమండ్రి ఎస్సీ పబ్లిక్ హెల్త్ కు సిఫార్సు చేయాలని కమిషనర్ నీ అప్పలరాజు కోరారు. కమిషనర్ ను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కలిసిన వారిలో అప్పలరాజుతోపాటు యూనియన్ కోశాధికారి బి నారాయణరావు వర్క్ ఇన్స్పెక్టర్లు, పిట్టర్లు వున్నారు.

## ఉద్యోగుల శ్రమదానం



**విశాలాంధ్ర-ఏలూరు:** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటి శ్రమదానం నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్‌లోని వివిధ శాఖల కార్యాలయాల్లో, పరిసరాలలో శనివారం శ్రమదానం చేపట్టారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించి ఆయా కార్యాలయాలను శుభ్రం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి. పుష్పమణి స్వయంగా కార్యాలయం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి స్వచ్ఛ పరిరక్షణలో భాగస్వాములయ్యారు.జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి. ఆర్. విజయరాజు, డ్వామా పిడి ఎ. రాము, మున్సిపల్ కమీషనరు ఎన్. భానూప్రతాప్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలెక్టరేట్ ప్రాంగణం, ప్రాంగణంలోవున్న వివిధ ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవిన్యూ అధికారి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యానికి భద్రత ల్పించడంలో ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

## నూజివీడు ఏసీగా సుందర్రావు

**విశాలాంధ్ర- నూజివీడుటౌన్:** నూజివీడు నియోజకవర్గం డిఆర్డిఏ వెలుగు ఏరియా కో ఆర్డినేటర్‌గా డక్కుమాల త్రిపుర సుందర్రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.మచిలీపట్నం డీపిఎమ్ ఐబిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై నూజివీడు వచ్చారు. ఇప్పటివరకు ఏలూరు డిపిఎం విజయ కుమారి నూజివీడుకు ఇంచార్జ్ ఏరియా కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

## మేయర్‌కు అప్పలనాయుడు శుభాకాంక్షలు

**విశాలాంధ్ర- ఏలూరు :** ఏలూరు ప్రథమ పౌరురాలు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పుట్టినరోజు సందర్భంగా పవర్ పేటలో ఉన్న మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకకు హాజరై మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలను ఉమ్మడి గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి

**విశాలాంధ్ర కామవరపుకోట:** భారతదేశ స్వాతంత్ర సమర వీరుడు సర్దార్ భగత్ సింగ్ 117 వ జయంతి సభ కామవరపుకోట మీ సేవ కేంద్రంలో సామాజిక హక్కుల వేదిక అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం అధ్యక్షతన జరిగినది.ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి ఇబ్రహీం పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటం వీరోచితంగా సాగుతున్న కాలంలో భగత్ సింగ్ తాత తండ్రులతో సహా ఆ మహెూత్సవంలో భాగస్వాములై ఉద్యమిస్తున్న త్వరలో నాటికి బాల్య దశలో ఉన్న సర్దార్ భగత్ సింగ్ తాత తండ్రుల పోరాట స్ఫూర్తితో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు గుద్దేటి సత్యనారాయణ, యువజన సమాఖ్య నాయకులు తాడిగడప సురేష్ రాజు, కరివేపాకు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు మానండి..

**విశాలాంధ్ర చాట్రాయి:** స్వార్ధ రాజకీయ ప్రయోజనాలతో తిరుమల తిరుపతి పవిత్రతను దెబ్బతీసే విధంగా అసత్యప్రచారాలు చేయవద్దని వైసిపి చాట్రాయి మండల నాయకులు గడ్డం లోకేశ్వరరెడ్డి ద్వజ మెత్తారు. వైసీపీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో రామా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల నాయకులు సంకు సత్యనారాయణ వసమా వాసు బండి శ్రీనివాసరెడ్డి వసంత రెడ్డి జి ఎస్ వి గడ్డం శ్రీనివాసరెడ్డి రాజేష్ పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య పోటీలో ఆపిల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏపీ పర్యావరణం టూరిజం మంత్రిత్వ శాఖ నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలో ముమ్మిడివరం ఆపిల్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని వాసంశెట్టి హారిక సౌమ్య ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని స్కూల్ కరస్పాండెంట్ గోదాసి పుండరీష్, హెచ్ఎం ప్రసాద్, డ్యాన్స్ టీచర్ హైమావతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతన సబ్ రిజిస్ట్రార్‌గా సరోజిని కుమారి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండల సబ్ రిజిస్ట్రార్‌గా కోన విమల సరోజినీ కుమారి నూతనగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న శేఖర్ బాబు ప్రభుత్వ బదిలీల్లో భాగంగా కొత్తపేట వెళ్లగా, బిక్కవోలు సబ్ రిజిస్ట్రార్‌గా విధుల్లో ఉన్న సరోజినీ కుమారి బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్య తలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అం దిస్తామని తెలిపారు. పలువురు అధికారులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## "వికాస" ఆధ్వర్యంలో 30న జాబ్‌మేళ

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ సోమవారం "వికాస" కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ"లో "జాబ్‌మేళ" నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళలో టాటా కేపిటల్ కంపెనీలో లోన్ ఆఫీసర్, వరుణ్ మోటార్స్ ప్రై.లిలో క్యాషియర్, ఎగ్జిక్యూటివ్(సేల్స్), ఐసాన్ ఎక్స్‌పీరియన్సెస్లో టెలిసేల్స్ రిప్రెజంటేటివ్, ఇసుజుమోటార్స్, పానాసోనిక్, డిఐసిసి ఇండో ఎంఐఎం కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ ట బిటెక్ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000 నుండి రూ.20,000 వరకు జీతం ం ఇన్సెంటివ్స్, భోజనం, వసతి,రవాణా సౌకర్యం ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 30వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376111, www.vikasajobs.com సంప్రదించవలెను.

## జిల్లా ప్రజా పరిషత్ సీఈవోగా లక్ష్మణ రావు

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జిల్లా ప్రజా పరిషత్ సీఈవోగా శనివారం బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణరావుకి కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు మోర్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమంచి కాశీ విశ్వనాథ్, రాష్ట్ర కార్యదర్శి యు శ్రీను ఎస్టీయూ భవన్ కన్వీనర్ సంపత్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ రాజు, కాకినాడ నగర అధ్యక్షులు మహేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## 'చేయూత'కు చిన్నారుల విరాళం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ తూరంగిలోని విజయ గాయత్రి స్కూలుకు చెందిన విద్యార్థులు గుప్పెడు బియ్యం అయిదు రూపాయలు అనే వినూత్న ఆలోచనతో వరద బాధితులకు అండగా నిలవాలని సేకరించిన రూ.15110, 500 కేజీల బియ్యాన్ని చేయూత సంస్థకు అందించారు. చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మొండి రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు షెల్టర్ కల్పించి వారికి ఉచితంగా విద్యనందించడంతోపాటు, వారి భవిష్యత్తుకు అండగా నిలిచేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. విజయగాయత్రి స్కూల్ చిన్నారులకు ఇలాంటి ఆలోచన రావడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులకు, విజయ గాయత్రి యాజమాన్యానికి అభినందనలు తెలియచేశారు.

# త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

### ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని, అప్పుడే జీవితం ఆనందంగా సాగుతుందని, ఇల్లు ఉంటే పెద్ద గౌరవమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించేందుకు 'మన ఇల్లు- మన గౌరవం' పేరిట కాకినాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన లబ్ధిదారుల అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన స్థలాల్లో ఎంత మంది ఇళ్లు నిర్మించుకున్నారు? ఎంత మంది నిర్మించుకోవాలి? ఎందుకు నిర్మించుకోవడం లేదు? ఇవన్నీ విషయాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే అధికారులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం అందజేసిన స్థలంలో ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణాలను చేపట్టుకోవాలని సూచించారు. పీఎంఏవై పథకం ఫేజ్-1లో ఇల్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు అందజేయగా, కాకినాడ నగరంలో మెప్మా ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల్లోని వారికి రెండు దఫాలుగా విడుదల చేసిన రూ.35 వేలతో పాటు రూ.70 వేలు రుణం కలిపి మొత్తం రూ.2.50 లక్షల మేరకు రుణం అందిందని, ఇక మిగిలిన స్వల్ప మొత్తం లబ్ధిదారుల వాటా వేసుకుని ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు. , పిల్లలకు నగరపాలక సంస్థ కమిషనర్ భావన మాట్లాడుతూ ఇటీవల ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారన్నారు. పీఎంఏవై 1.0లో మంజూరైన ఇళ్లకు సంబంధించి కేంద్రం విడుదల చేసే నిధులు మార్చి 2025 తర్వాత రావని, అందుకే లబ్ధిదారులు మార్చి నెలలోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. రాబోయే ఆరు నెలల్లోనే ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. పీఎంఏవై 1.0లో స్థలాలు పొందిన వారికి 2.0లో స్థలాలు రావని స్పష్టం చేశారు. సొంత ఇల్లు అందరికీ ముఖ్యమని దీనిపై దృష్టి సారించాలన్నారు. కాంట్రాక్టర్లు కూడా ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారని, లబ్ధిదారులు ఆలోచించాలన్నారు. ముందుగా గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్యనారాయణ, ఈఈ వై.శ్రీనివాస్, డీఈ కేవీఎస్ఎన్ రెడ్డి, మెప్మా పీడీ ప్రియంవద, కాకినాడ నగరపాలక సంస్థ టీపీఆర్వో శైలజ, గృహ నిర్మాణ లబ్ధిదారులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి వెంకట్రాజు, గృహ నిర్మాణ సంస్థ ఏఈలు, డ్వాక్రా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

### జనసేన పార్టీ ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్

విశాలాంధ్ర - గండేపల్లి : జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్ డిమాండ్ చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లడ్డూ వివాదంపై ఆలయాల్లో చేస్తున్న ప్రత్యేక నిరసన పూజలకు మద్దతుగా గండేపల్లి మండలం తాళ్లూరు మఠంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక నిరసన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కల్తీ నెయ్యితో దేశంలోనే కాదు ప్రపంచ దేశాలతో సైతం పేరు ప్రఖ్యాతులుగాంచిన తిరుపతి వెంకన్న ప్రసాదమైన లడ్డులో కలిపి భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. ఈ పనిపై జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది వ్యక్తులు పవన్ కళ్యాణ్ హిందూ మతానికి మాత్రమే అన్నట్టుగా మాట్లాడుతున్నారని అది పొరపాటు అన్నారు. ప్రభుత్వాలు వెంటనే కారకులైన వారిపై చర్యలు తీసుకుని అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒకరిపై మరొకరు నిందలు

- ఆలయాల్లో పోటాపోటీగా అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల పూజలు
- కాలం గడిపేందుకే అంటున్న నేతలు

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్రంలో ఎక్కడ చూసినా తిరుమల లడ్డు 'వి' వాదమే వినిపిస్తుంది. హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే కలియుగ వేంకటేశ్వర స్వామి ప్రసాదానికి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ల్యాబ్ పరీక్షల ద్వారా నిర్ధారించింది. ఐతే ఆ పరీక్షల ఆధారంగా గత ప్రభుత్వానిదే ఈ పాపం అంటూ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, కూటమి నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై పవన్ ప్రాయశ్చిత దీక్ష చేస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసింది. అందులో ఎంత వాస్తవముంది అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. అధికార పార్టీ నేతలు తప్పు జరిగింది క్షమించు వేంకటేశ్వర స్వామి అంటూ ఆలయాల్లో పూజలు చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీ వైసిపి నేతలైతే అదే ఆలయాల్లో పాపపు ప్రక్షాళన పూజ లు నిర్వహిస్తున్నారు. ఇలా పూజలు చేస్తూ గత ప్రభుత్వం పాలనలో ఇచ్చిన కాంట్రాక్టర్ సప్లై చేసిన నెయ్యిలోనే కల్తీ జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ మూడు నెలలు ఏమీ చేశారు. 100 రోజుల పూర్తయ్యాకే లడ్డు వివాదాన్ని బయిటకు తెచ్చారు. పాలన వైఫల్యాలు బయటకు రాకుండా ప్రజలను పక్కతోవ పట్టించేందుకే ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వేసిన సిట్ పై నమ్మకం లేదని సీబీఐ విచారణ చేయించాలని, ఇదంతా ఇరు పార్టీ నాయకులు కాలం గడుపుకోవడానికేనని ఆరోపిస్తున్నారు.

## వ్యాస రచన పోటీల్లో మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిప్రతిభ

విశాలాంధ్ర - సామర్లకోట : జిల్లా విద్యాశాఖ ,వైద్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ స్కూల్ విద్యార్థిని జిల్లా ఫస్ట్ సాధించినట్లు బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట కూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. సేవ్ గర్ల్ చైల్డ్ అం శంపై కాకినాడలో వ్యాస రచన పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పదో తరగతి చదువుతున్న కే భవ్యశ్రీ ప్రదమస్థానం సాధించి రూ. 5000 నగదు ప్రోత్సాహకానికి ఎంపికైనట్లు సాయి రామకృష్ణ తెలిపారు. ఎస్ఎంసి చైర్మన్ చక్రధర్, వైస్ చైర్పర్సన్ ఇంజరపు సునీత, ఎయిఓటులు శివ రామకృష్ణయ్య, పుల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బలక్ష్మి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రం వాడపల్లి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వరస్వామిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం కార్పొరేషన్ మెంబర్ ఇందుకూరి సుబ్బలక్ష్మి, వారి భర్త ఎమ్మెల్సీ చెరగని చిరునవ్వుకు చిరునామా ఇందుకూరి రఘురాజుదర్శించుకున్నారు. వారిని టీడీపి మండల పార్టీ అధ్యక్షుడు, కాబోయే ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), లొల్ల సర్పంచ్, క్లస్టర్ ఇన్చార్జి కాయల జగన్నాథం, పార్టీ అధికార ప్రతినిధి సాగి చక్రవర్తి వర్మ స్వామి చిత్రపటంతో సత్కరించారు. గుత్తేదారు ఊబలంక దండు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డుపై ఆరోపణలు సరికాదు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని తాళ్లూరు మఠంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి తోట నరసింహం శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ ప్రసాదం అపవిత్రం చేశారనే ఆరోపణలు మీద తప్పులను సరిదిద్ది ఆ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకుంటున్నామని తోట నరసింహం అన్నారు. నరసిం హం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని, కేవలం తిరుపతి వెంకటేశ్వర స్వామిని అడ్డుపెట్టుకొని ప్రత్యేక డ్రామాలాడు తున్నారని ఆయన విమర్శించారు. లడ్డు అపవిత్రత పై నిజం నిగ్గు తేల్చాలని ఆయన అన్నారు.

కార్యక్రమానికి ముందుగా ఆలయ మెట్లును శుభ్రంగా కడిగి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

# తెలుగుజాతి ప్రతిష్టను ఇనుమడింప చేసిన ఘనత ఎన్టీఆర్‌దే

## ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

విశాలాంధ్ర-దేవరపల్లి: తెలుగుజాతి ప్రతిష్టను ప్రపంచంలో ఇనుమడింప చేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావు దేనని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు . దేవర పల్లి మండలం దుద్దుకూరులో శనివారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన కొద్ది రోజులలోనే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దేని అన్నారు. ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవ ఆంధ్రప్రదేశ్ ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా దుద్దుకూరు గ్రామానికి చెందిన కోమటి సూర్యనారాయణ సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోమటి సూర్య నారాయణను, కే నరసింహ మూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అనిల్ తెలుగుదేశం నాయకులు కంటిపూడి సుబ్బారావు ముళ్ళపూడి దొరాజ చౌదరి దుద్దుపూడి హరిబాబు కరుటూరి ధనుంజయ కొయ్యలమూడి చినబాబు కాకర్ల సుజనా దేవి సాంబ సూర్యచంద్రం యాగంటి వెంకటరత్నం కూచిపూడి చక్రవర్తి జనసేన నియోజవర్గం ఇంచార్జ్ డి సువర్ణ రాజు సాంబ శ్రీనివాస్ కారణం గణేష్ చప్పటి శివ నాగ ప్రసాద్ దుద్దుకూరు సర్పంచ్ బొంత నాగమణి మాజీ సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణ, జనసేన బిజెపి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దేశ నేతలు చిన్నబాబు సుబ్బారావు సత్కరించారు.

## స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - తాళ్లరేవు : మండలంలోని పి మల్లవరం గ్రామ పంచాయితీలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఆలోచన మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను 2047 సంవత్సరానికి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా చేయడానికి సంబంధించి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను గ్రామ సభ ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ మేరకు స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా మనమందరం పనిచేస్తూ ముందుగా మన మల్లవరం పంచాయతీని ఆదర్శ పంచాయతీగా చేయడానికి ప్రతీ కుటుంబ సభ్యులు భాధ్యత తీసుకోవాలని, గ్రామంలో కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగి సహకారాలుతో అభివృద్ధి పథంలో నడిపించు కోవడానికి కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. .ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి పితాని శ్రీరాం, ఉప సర్పంచ్ రామకృష్ణ, యంపిటిసి సభ్యులు రాంబాబు, రాయుడు సింహాచలం, సత్యనారాయణ, సుబ్బారావు, పాండురంగ, రామకృష్ణ, నాగేశ్వరరావు, పురుషోత్తం, బుజ్జి, క్రాంతి, గౌతం, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు,

## కళాకారులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొత్తపేట : కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అధ్యక్షులు కొమారిపాటి ఏసు వెంకట ప్రసాద్ కోరారు. శ్రీ కళా స్రవంతి సంగీత వాయిద్య నృత్య కళాకారుల సంఘం పలివెలలో కళాకారుల భవనంలో కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ కళలకు, కళాకారులకు ప్రాచుర్యం తగ్గిన నేపథ్యంలో కళాకారుల కుటుంబాలను పోషించలేక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని యేసు వెంకటప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవలసిన సమయం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌ను చిత్రమవుతున్న కళాకారుల జీవితాలను ఆదుకోవాలని ఆయన కోరారు. సామాజిక పెన్షన్ పెంచి పేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం కళాకారులకు రూ.10,000 ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు దానే లంక నాగబాబు, కార్యదర్శి కొరివి సత్తిబాబు, ఉప కార్యదర్శి సాంబశివ కోటయ్య, కోశాధికారి దానే లంక ప్రకాష్ , కళాకారులు పాల్గొన్నారు.

## జీబీఆర్ విద్యార్థుల శ్రమదానం

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక జిబిఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రైల్వేస్టేషన్ శుభ్రం చేసి శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ బాల శేఖర్, డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ పెద్ద అబ్బాయిరెడ్డి, పిఆర్ఎల్ స్వామి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆనందరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### 50 మంది దీప్తి డిగ్రీ విద్యార్థుల రక్తదానం

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, అమలాపురం ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. 47 మంది డిగ్రీ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన మామిడికుదురు సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ ఒకరు రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురికి ప్రాణం నిలపవచ్చునన్నారు. దీప్తి విద్యా సంస్థల చైర్మన్ డివివి సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగాధిపతులు కోడూరి వెంకటేష్, యాలంగి రవికుమార్‌తో పాటు మరో 47 మంది విద్యార్థినీ, విద్యార్థులు రక్తదానం చేశారు.

## లడ్డూ పై చంద్రబాబు కుటిల రాజకీయాలు

### వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - పెదపూడి,అనపర్తి : సిఎం చంద్రబాబు తన కుటిల రాజకీయాలకు కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడం దుర దృష్టకరమని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి విమర్శించారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రామవరం గ్రామ దేవత బాపనమ్మ తల్లి ఆలయంలో వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, కూటమి నేతలు తిరుపతి లడ్డు తయారికి అప్పగించే నెయ్యిలో కల్తీ జరిగిందని ఆరోపించడం, టిటిడి కార్యనిర్వహణ అధికారి ఆ నేతితో లడ్డూ తయారు చేయలేదని చెప్పడంతో చంద్రబాబు స్వార్ధ రాజకీయం దీంతో స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గొలుగూరి గోవిందరెడ్డి, పీహెచ్సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి, కర్రి గాంధీరెడ్డి, లంక ప్రసాద్, కర్రి గోపాలరెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, లంక ప్రసాద్, కర్రి శ్యామ్ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కూటమి పాపపు పాలనకు ప్రక్షాళన జరగాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : హిందువుల మనోభావాలు దెబ్బ తీసి, తన స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకున్న అవకాశవాది సిఎం చంద్ర బాబు అని వైయస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి రఘు రామ్ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపు మేరకు చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి పాపపు పాలన ప్రక్షాళన కావాలని స్థానిక శ్రీ వెంక టేశ్వర స్వామి ఆలయంలో శనివారం జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ చంద్రబాబు 100 రోజుల పాలనలో జరిగిన లోపాలను కప్పి పుచ్చుకోవడానికి, సూపర్ ఆరు పథకాలు అమలు చేయలేక రాజకీయాలను ప్రకృతోవ పట్టిస్తున్నారన్నారు. లడ్డు పవిత్రతపై దుష్ప్రచారం చేసిన దోషులను శిక్షించాలని వేంకటేశ్వరస్వామిని, రాజగోపాలస్వామిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒమ్మి లక్ష్మీ తేజస్వీ చెరుకూరి జయరాజు, ఆకుల శ్రీధర్, గొల్లపల్లి శ్రీను, కొట్టు శివరామకృష్ణ, కీలపర్తి వీరబాబు, రెడ్డి భాను ప్రతాప్, నీల పల్లి అప్పారావు, పైలా చైతన్య, దత్తి శ్రీనివాసు, మొగ్గ నాని, మల్లువలస శ్రీహరి, కొల్లు యేసు, నిమ్మకపూడి శ్రీహరి, రాజ్‌కుమార్, పచ్చిపులుసు వీరబాబు పాల్గొన్నారు.

## 'లడ్డు' వివాదంపై సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయాలి

### -మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : శ్రీవారి లడ్డు వివాదంలో చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శనివారం ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తిరుపతి నుండి తీసుకువచ్చిన లడ్డూలను తల మీద పెట్టుకుని వెంకటేశ్వర స్వామి గుడి మాడవీధుల్లో ఒక ప్రదక్షిణ చేసి అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆలయం బయట మీడియా సమావేశంలో పాల్గొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన 100 రోజుల పాలనలో చేసిన తప్పులు కప్పిపుచ్చు కునేందుకు శ్రీవారి లడ్డుపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండపడ్డారు. మీరు సిట్ అంటే కూర్చునే స్టాండ్ అంటే నించునే సిట్‌తో విచారణ చేయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రీవారి లడ్డుపై మీకు నిజంగా అంత చిత్తశుద్ధి ఉంటే ఈ లడ్డు వివాదాన్ని సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు జరిపించాల్సిందిగా కోరారు.

## జాతీయవాది గుర్రం జాషువా

విశాలాంధ్ర - కొవ్వూరు : ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుర్రం జాషువ అని కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు . శనివారం గుఱ్ఱం జాషువా 129వ జయంతి సందర్భంగా కొవ్వూరు ఎల్ఐసి ఆఫీస్ దగ్గర వున్నా గుఱ్ఱం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన అభ్యుదయ కవితలతో జాతీయవాదాన్ని వినిపించి కుల వివక్షతకు, దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా, సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన తెలుగు దళిత కవిత్వానికి 'ఆదికవి'గా పేరుగాంచారని అన్నారు . ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ది సభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ , సూరపనేని చిన్ని ఎం . రామచంద్రరావు , గెల్లా కేశవ్, కాకర్ల సత్యేంద్ర, జయరాజు, గోవర్ధనపు శ్రీనివాస్ మూర్తి, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయాలి

### బీఎస్పీ నాయకుల డిమాండు

విశాలాంధ్ర - పెరవలి : అంబేద్కర్ ఫ్లెక్సీని చింపిన ఉండి ఎమ్మెల్యే రఘురామ రాజును, కాకినాడలో దళిత ప్రొఫెసర్‌పై దుర్భాషలాడి దాడిచేసిన ఎమ్మెల్యే నానాజీలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద పెరవలి మండలం బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపి, అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేటికీ దళితులపై దాడులు జరుగుతున్నాయంటే అందుకు గల కారకులపై తగినచర్యలు తీసుకోకపోవడమేనని ఆరోపించారు. ఇప్పటికైనా రఘురామరాజును, నానాజీని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సత్యన్నారాయణ , సిర్రా రాజు, బద్దా జాన్, శ్రీనివాస్, శ్రీలక్ష్మి, రాంబాబు పాల్గొన్నారు.

## వలంటీర్లను ఆదుకోవాలి

### జిల్లా కన్వీనర్ సతీష్

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వలంటీర్స్ సంఘం అక్టోబర్ 2వతేదీ వరకు గాంధేయ మార్గమున శాంతియుత పద్ధతిలో వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా శనివారం ఛలో కలక్టరేట్ వద్ద మౌన ప్రదర్శన నిర్వహించారు. వలంటీర్స్ జిల్లా చైర్మన్ కామ్రేడ్ సత్తిబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వలంటీర్లకు కూటమి ప్రభుత్వం అంటుండగా ఉంటుందని. నమ్మి కూటమి గెలుపు కోసం కృషి చేసిన వలంటీర్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సానుకూల నిర్ణయం తీసుకోవాలని. సత్తిబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ బందారు బాలకృష్ణ వాలంటీర్స్‌కు గత ప్రభు త్వం ఇచ్చిన ఐదువేల రూపాయలు బకాయి పెట్టిందని, ఆకలితో అలమటిస్తున్న వాలంటీర్స్ ఒక్కొక్కరికి రూ. 20 వేల ప్రభుత్వం వెంటనే వారి ఎకౌంటులో జమచేయాలని బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సురేష్, అజయ్‌కుమార్, రాయుడు ప్రసాద్, శ్రీనివాసరావు, శివ, బాషా శివరామకృష్ణ, పనసా శ్రీనివాసరావు,వాలంటీర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీకి మద్దతు తెలిపారు.

## ఐటీసీ సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో
## పిల్లల సమగ్ర వికాసంపై చర్చ

విశాలాంధ్ర - రాజమండ్రి: ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో "బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (పెద్ద కలలు: మీ ఊహలకు రెక్కలు తొడగండి)" అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో ప్యానెల్ చర్చకు మందిరా బేడి, ప్రకాశ రావు (మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్ (డిఎం - నిమ్హాన్స్), రెవ. రోహన్ డి అల్మేడా (ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠశాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో "ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్" (పిల్లల ఊహను ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత) అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేది ప్రాథమిక అంశంగా ఎలా నిలుస్తుంది, అది సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది, కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సవాళ్లను అధిగమించడంలో వారికి ఏ విధంగా సహాయపడుతుందనే అంశాలను ప్యానెల్ చర్చించింది.

## పీహెచ్‌సీలో స్వచ్ఛతా హి సేవ

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం గ్రామంలోని పిహెచ్‌సి సెంటర్‌లో ఏపిఎమ్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవలో భాగంగా పరిసరాలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న పరిసరాలు పరిశుభ్రత మన బాధ్యత అంటూ స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో అన్ని శాఖల వారు తమ వంతు కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సీతానగరంని ప్రభుత్వ పి హెచ్ సి సెంటర్లో నేడు మండల సమాఖ్య పరిసరాలను పరిశుభ్రం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి, విఓఏలు, ఆశ వర్కర్లు, వైద్య అధికారి డాక్టర్ రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాప ప్రక్షాళన కార్యక్రమం

విశాలాంధ్ర - కొవ్వూరు : ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితిలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి పై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి తలారి వెంకట్రావు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ రాజేశ్వరి గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు పాప ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించారు. తలారి వెంకట్రావు 108 కొబ్బరికాయలను కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. తలారి వెంకట్రావు మాట్లాడుతూ 2014 నుండి 19 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ఆ సమయంలో కల్తీ నెయ్యి రావడం పట్ల వెనక్కి పంపించచరని, 2019 24 వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేసిన సమయంలో నెయ్యి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోన్నారని అన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే కల్తీ నెయ్యి తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రవేశించిందని గుర్తు చేశారు. కేవలం ఎన్నికల హామీలను మరిచిపోవడం కోసం ప్రజలను పక్కదారి పట్టించేందుకే చంద్రబాబు నాయుడు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, కొవ్వూరు నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ శివరామకృష్ణ , పట్టణ అధ్యక్షులు భాస్కరరావు, కొవ్వూరు మండల అధ్యక్షులు సత్యనారాయణ, కౌన్సిలర్లు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, రమేష్‌బాబు, నాగరాజు, ప్రసన్న , అంకుల్ లిల్లీ వెంకట పద్మలేల, సాయిగీత, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ వైసీపీ నాయకులు, పాల్గొన్నారు

## ఎంపీపీ రామిశెట్టి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : స్వామివారి విశిష్టతను సాటి చెప్పేందుకే ఆలయాల్లో ప్రత్యే క పూజలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. తిరుపతి లడ్డు పై స్వామివారి లడ్డూను అపవిత్రం చేసినందుకు దాన్ని ప్రక్షాళన చేయాలని వైసిపి అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు ఏలూరు జిల్లా వైసిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు పిలుపుమేరకు ఆలయా ల్లో పూజలు నిర్వహించారు. సింగరాయపాలెం శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం , గురజ గ్రామంలో శ్రీ గంగ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం, శ్రీ వేణుగోపాల స్వామివారి దేవ స్థానం, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , సర్పంచ్ మంచాల సరస్వతి , మండలపార్టీ అధ్యక్షులు మోట్రు ఏసుబాబు , మండల కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు , కోమటి విష్ణు , మరీదు వసంతరావు , మేడూరి వెంకటేశ్వరరావు , పుట్టి సుబ్బారావు రాంబాబు పాల్గొన్నారు.

# రాజకీయపాలనా విధానంలో మార్పులు ఆవశ్యం

విశాలాంధ్ర - పిఠాపురం : భారతదేశం స్వతంత్రం రావడానికి ఎంతో కృషిచేసిన భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వాటిని పాటిస్తూ ముందుకు సాగిన రోజునే భారతదేశానికి మేలు జరుగుతుందని అడ్వకేట్ దల్లి శ్రీనివాస్ అన్నారు. 117వ జయంతిని పురస్కరించుకుని పిఠాపురం భగత్ సింగ్ జయంతి వేడుకలను సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ దల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రాక్టికల్‌గా చూపించిన బాంబు పేలుడును పెద్ద నేరంగా భావించి శిక్ష విధించారని, ఆనాటి కాలంలో ప్రజలకు అవగాహన లేని కారణంగా శిక్ష నుండి తప్పించే చర్యలు లోపం వలనే భగత్ సింగ్ ఉరిశిక్షకి గురయ్యారని ఆయన వివరించారు. యువత భగత్ సింగ్‌ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన ఉపదేశించారు. సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ మాట్లాడుతూ భారతీయులకు స్వతంత్ర స్వేచ్ఛ కోసం ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం తెచ్చి పెడితే ఈనాటి పాలకులు లద్దులను అద్దాగా ప్రవేటీకరణ పద్ధతులతో కొనసాగిస్తున్నారని డైవర్ట్ రాజకీయాలతో పరిపాలనాకాలం వృధా చేస్తున్నారని, దేశ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి యువత ఉపాధి గురించి ఆలోచించడం లేదని ఆయన మండిపడ్డారు. భగత్ సింగ్‌ని ఆదర్శంగా తీసుకుని పాలనా విధానం సాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, అరుణ్, మర్రి పాదాలు వీరబాబు పాల్గొన్నారు.

## సొంతింటి కలను నిజం చేసుకోవాలి
### కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో కాకి నాడ రూరల్ మండల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఇల్లు మన గౌరవం ద్వారా గృహ లబ్ధిదారుల అవగాహన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ప్రతి మనిషి కల సొంత ఇల్లు నిర్మించుకో వడం, మన ఇల్లు మన గౌరవం ద్వారా గృహ లబ్ధిదారుల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంబంధిత శాఖల వారికి ఎమ్మెల్యే పంతం నానాజీ అభినందనలు తెలిపారు. లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఈ అవకా శాన్ని ఉపయోగించుకొని ఇంటిని నిర్మించుకొని సొంతింటి కలను నిజం చేసుకోవాలని కోరారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో చొరవ తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించి నూతన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ , గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు టి నాగరాజు అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మంజీరా మాట్లాడుతూ హృదయాన్ని రక్షించుకునే అంశంపై అవగాహన చాలా అవసరమని, గుండె ఆరోగ్యానికి మంచి జీవన శైలిని ప్రోత్సహించడమే ప్రపంచ హృదయ దినోత్సవ ఉద్దేశం అని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఎల్లప్పుడూ సంతోషంగా నవ్వుతూ ఉండాలని ప్రతి ఒక్కరు కూడా హృదయ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని ఆమె తెలియజేశారు. అదేవిధంగా మంచి ఆహారపు అలవాటులు, మంచి జీవనశైలిని ప్రతి ఒక్కర్రూ కూడా దయనందిన జీవితంలో ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు కూడా వ్యాయామం జాగింగ్ వంటివి చేయాలని, శారీరక శ్రమ ఉన్నప్పుడు మానవ శరీరం ఉత్తేజంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తులసి లక్ష్మి, మహమ్మద్, సురేష్ రావు, అరవింద్ కళ్యాణ్, భువనేశ్వరి, కే శ్రీనివాస రావు, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా

విశాలాంధ్ర - జగ్గంపేట : కాకినాడ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాకినాడ కార్యదర్శి, రైల్వే బోర్డు మెంబర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలు, అలాగే మనం ఉండే ప్రతి చోటా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకె వాలంటీర్లు అప్పన్న, పుష్ప, ప్రవల్లిక, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

విశాలాంధ్ర-దేవరపల్లి: గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి డి సువర్ణ రాజులు పేర్కొన్నారు. మండలంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ ఉత్సవాలు జరిగాయి. యాదవోలులో గ్రామ సచివాలయం ప్రారంభించారు. దుద్దుకూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఆండ్రు అనిల్, టిడిపి నేతలు తెలుగుదేశం పార్టీ నేతలు పెన్మచ్ఛ సుబ్బరాజు. గద్దె శ్రీనివాస్ బొల్లిన విజయ భాస్కర్, కరుటూరి ఉషారాణి, శ్రీనివాస్, యద్దనపూడి రవీంద్ర, దొనెల్లి గంగాధర్, ఆచంట శేషారావు, ఆచంట గోపాలకృష్ణ యద్దనపూడి బ్రహ్మ రాజు, దంపన బోయిన బ్రమరాజు గద మురళి, అజిత్ కుమార్ పిన్నమనే సత్యనారాయణ, ముమ్మిడి సత్యనారాయణ, పిన్నమనేని మధు బాబు, చిలక రాజేష్, గన్నమని గోపి, నుదురుపాటి శ్రీనివాస్ , కరుటూరి ధనుంజయ, ముళ్ళపూడి దొరాజి చౌదరి, కంటిపూడి సుబ్బారావు యాదవులు సర్పంచ్ సున్నం ప్రసాద్ జనసేన నేతలు అనిశెట్టి శ్రీనివాస్ అనిశెట్టి గంగరాజు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కట్నం గణేష్ కోలా కిరణ, తహశీల్దార్ రాజలక్ష్మి ఎంపీడీవో ప్రభాకరరావు టిడిపి, జనసేన, బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు

# పీఎం శ్రీ యోజన లక్ష్యాలు సాధించాలి

## కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : పీఎం శ్రీ యోజన పథకం నిధులతో పాఠశాలల మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు, మెరుగైన బోధన, అభ్యాసంతో విద్యార్థులను 21వ శతాబ్దపు కీలక నైపుణ్యాలతో కూడిన సం పూర్ణ, సుసంపన్నమైన వ్యక్తులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చదవడం నాగరాణి అన్నారు. కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా - పీఎం శ్రీ యోజన పథకం లక్ష్యాలు, ప్రయోజనాలపై సంబంధిత అధికారుల శాఖల అధికా రులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని శనివారం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ యోజన పథకం క్రింద మొదటి విడత - 24, రెండవ విడతలో - 1 మొత్తం 25 పాఠశాలలను పీఎం శ్రీ యోజన పథ కం క్రింద ఎంపిక చేశామన్నారు. ఈ స్కీమ్ కింద జిల్లాలో ఎంపిక చేసిన 25 పాఠశాలలను పీఎం శ్రీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఆయా పాఠశా లలో మౌలిక వసతుల అభివృద్ధికి ఒక్కొక్క పాఠశా లకు రూ.6 లక్షల నిధులను మంజూరు చేశా మని, పాఠశాలలను అభివృద్ధి చేసి, అప్‌గ్రేడ్ చేస్తామని, ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, లైబ్ర రీలు, అవసరమైన ఆధునిక మౌలిక సదుపా యాలు కల్పించనున్నట్లు తెలిపారు. దేశ విద్యావ్య వస్థలో అవసరమైన మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చిందని, ఈ పాలసీ లక్ష్యాలను సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 2022లో పీఎం శ్రీ యోజన అనే కొత్త పథకాన్ని ప్రకటించిందన్నారు. 2022 -23 నుండి 2026-27 వరకు ఐదు సంవత్స రాలు ఈ పథకం కొనసాగుతుందన్నారు. ఈ పథకంతో లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పాఠశాలల లక్ష్యం మేరకు మెరుగైన బోధన, అభ్యాసం, అన్ని విధాల అభివృద్ధి మాత్రమే కాకుండా, 21వ శతాబ్దపు కీలక నైపుణ్యాలతో కూడిన సంపూర్ణ, సుసంప న్నమైన వ్యక్తులను తయారుచేయాల్సి ఉంటుందన్నారు. ఈ పాఠశాలల్లో అవలంబించే బోధనా విధానం మరింత అనుభవపూర్వకంగా, సంపూర్ణంగా, సమగ్రంగా, విచారణ, ఆవిష్కరణ ఆధారితంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం ప్రయోజనాల లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సమావేశంలో ఎస్ఎస్ఏ ఏపీసీ పి. శ్యాం సుందర్, డీఈవో కార్యాలయం ఏడి వెంకటేశ్వ రరావు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డి.మహేశ్వ రరావు, బీసీ వెల్ఫేర్ అధికారి గణపతి రావు, ఏఎంఓ రామ కోటేశ్వరరావు, ఎంపిక చేసిన 25 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజ హితమే సాహిత్యం

## తెలుగు జాతీయసదస్సులో వీసీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రాచీన భారత సాహిత్యంలో విశ్వానికి సంబంధించిన అనేక విషయాలు ప్రస్తావించారని, సమాజ హితమే సాహిత్యమని ఆదికవి నన్నయ విశ్వవి ద్యాలయం ఉపకులపతి ఆచార్య వై. శ్రీనివాసరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యం, స్ఫూర్తి కుటుంబం సంయుక్త ఆధ్వర్యంలో లో ఆచార్య డి.జ్యోతిర్మయి అధ్యక్షతన శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి రచనలు ఆధునిక, ఆధ్యాత్మిక, వైజ్ఞా నిక, సామాజిక దృక్పథం" అనే అంశంపై జరిగిన తెలుగు జాతీయ సదస్సును ఉపకులపతి శనివారం ప్రారంభించారు. దీనిలో భాగంగా శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి రచనలు- ఆధునిక, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, సామాజిక దృక్పథం" పేరుతో ప్రచురించిన పరిశోధన పత్రాల గ్రం థాన్ని వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో శాస్త్ర, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందాయని, మన పూర్వీకులు ఎటువంటి సాంకేతికత లేని కాలంలో విశ్వాన్ని గుర్చిన అనేక విషయాలను ప్రస్తావించారని చెప్పారు. ఇటువంటి సదస్సుల ద్వారా సాహిత్యం లోని లోతైన విషయాలు వెలుగులోనికి వస్తాయని తెలిపారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ అనుబంధ కళా శాలలతో ఉన్న ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో తెలుగుశాఖకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విభిన్న దృక్పథాలతో 40 గ్రంథాలు వ్రాసిన విశ్వస్ఫూర్తి వారి సాహిత్య స్ఫూర్తి అభినందనీయమన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ తరపట్ల సత్య నారాయణ మాట్లాడుతూ ఈ సదస్సుకు 350 మంది దక్షిణాది రాష్ట్రాల నుండి హాజరయ్యారని, 79 పరిశోధన పత్రాలతో సదస్సు వ్యాసావళి పరిశోధన గ్రంథాన్ని ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సభాధ్యక్షులు ఆచార్య డి.జ్యోతిర్మయి, కన్వీనర్ డాక్టర్.తరపట్ల సత్య నారాయణ, నాగార్జున యూనివర్సిటీ పూర్వ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకర్, యోగి వేమన సీఈ ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి, స్ఫూర్తి కుటుంబం అధర్ ఎం. రజనీకాంత్, మేనేజింగ్ ట్రస్టీ సదాశివరావు, ఆచార్యశంకర్ పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా పనిచేయాలి

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు పురపాలక సంఘానికి రావల సిన రూ.1.50కోట్లు రాకపోవడం బాధాకరమని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. కొవ్వూరు పురపాలక సంఘ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన శనివారం జరిగింది . ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 2023 -2024 సంవత్సరంలో కొవ్వూరు పురపాలక సంఘ లో పెరగవలసిన డిమాండ్స్ పెరగకపోవడం వల్ల ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులు రాలేదని తెలిపారు. కారణాలు ఏమైనా సంబంధిత నిధుల ఆగిపోవటం బాధాకరమని వాపో యారు . ఆ నిధులు వచ్చిఉంటే పట్టణం అంతా సీసీరోడ్లు అయ్యేవని అన్నారు . రాబోయే పుష్కరాలకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలనీ సూచించారు. ఉద్యోగస్తులు, కౌన్సిలర్‌లు కలిసి కట్టుగా పనిచేసి పట్టణాన్ని సుందరవణంగా తీర్చిదిద్దాలని తెలి పారు. నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని పేర్కొన్నారు. పట్నంలో వీధి లైట్లు సమస్య పరిష్కారానికి అధి.కారులు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కంఠమని రమేష్ కోరారు . గౌతమీనగర్ పోస్టుమార్టం రూమ్ వద్ద తూర్పుగేట్ వల్ల పరిసర ప్రాంత ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్ పిల్లల మర్రి మురళి కృష్ణ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు . అజెండాలోని అన్నిఅంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది,. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కోడూరి శివ రామ కృష్ణ , రుత్తల భాస్కర రావు , బత్తి నాగరాజు , అక్షయపాత్ర రవీంద్ర , అంకులు లిల్లీ పద్మా లీల , మద్దిపాటి సాయి గీత , సఖినేటిపల్లి చాందిని , పాలూరి నీలిమ చీర అరుణ , పతివాడ నాగమణి , బొందన సత్యనారాయణ , కండెల్లి రామారావు , మురుకొండ రమాదేవి , షైక్ అహమ్మద్ అలీ , కమీషనర్ టి . నాగేంద్ర కుమార్ , మేనేజర్ సాయి , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కుమార్తె

విశాలాంధ్ర - ఆలమూరు : కొడుకులు లేని ఆతండ్రికి కూతురే అంత్యక్రియలు నిర్వహించి రుణం తీర్చుకుంది. మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన గన్ని అమ్మిరాజు (64) గురువారం మృతి చెందారు. తన ఏకైక కుమార్తె సీతామాలక్ష్మి అమెరికాలో నివాసము ఉంటున్నారు. తండ్రి అమ్మిరాజు మరణ వార్త తెలుసుకుని బయలుదేరి ఆమె శనివారం ఆలమూరుకు చేరుకున్నారు. తన తండ్రికి తల కొరివి పెట్టి ఆలమూరు గోదావరి గట్టున ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలను శాస్త్రక్తంగా ఆమె నిర్వహించారు. తండ్రికి తల కొరివి పెట్టిన ఈ సంఘటనను పలువురు ఆసక్తిగా తిలకించారు.

# వేగవంతమైన సేవలకు ఆన్‌లైన్ విధానం

## జిల్లా జడ్జి మంగాకుమారి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : కక్షిదారులకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌చార్జి జిల్లా జడ్జి మంగాకుమారి అన్నారు. రాష్ట్ర హైకోర్టు అమరావతి వారి ఆదేశాల ప్రకారం శనివారం స్థానిక న్యాయ సేవాధికార సంస్థ భవనంలో న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు ఆన్‌లైన్ విధానం ద్వారా కేసులను దాఖలు చేసే ప్రక్రియ పైన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా జడ్జి పి.మంగా కుమారి మాట్లాడుతూ కక్షిదారులకు మరింత వేగవంతమైన, నాణ్యమైన న్యాయ సేవలు అందించడం కోసం ఆన్లైన్ విధానం ద్వారా కేసులను దాఖలు చేసు కోవడానికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ అదనపు జిల్లా జడ్జి ఎం.సునీల్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఐ.శ్రీనివాసమూర్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కేకేవి.బుల్లి కృష్ణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొనే సీతారామ్, తిగురుపల్లి సుబ్బారావు, జి.సతీష్ రిపోర్స్ పర్సన్స్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలకు ఎంపికలు

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: అథ్లెటిక్స్ పోటీల్లో నూజివీడు నియోజకవర్గ జట్టు ఎంపికకు స్థానిక డిఏఆర్ కళాశాలలో నూజివీడు బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీవీఎస్ సత్యనారాయణ పోటీలను ప్రారంభించారు. స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన నూజివీడు, చాట్రాయి, ముసునూరు, ఆగిరిపల్లి, మండలాల ప్రభుత్వ పాఠశాలల నుండి అండర్ 14,17 విభాగంలో బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహించి, ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాణి, సరళ,నాగరాజు,రవీంద్ర, సుగుణ రావు,నాగేశ్వరరావు, వనజ, లక్ష్మి, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్, హారతి, సుకుమార్, అలీ ఖాన్, హేమ, పుల్లారావు, చిన్న, శ్రీనివాసరెడ్డి, అన్నామణి, శివ, నాగేంద్రరావు, నాగమణి, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ఈ సందర్భంగా పౌష్టికహార మహోత్సవ కార్యక్రమం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు లైన్స్ కమ్యూనిటీ హాల్లో శనివారం శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో ఎవి ఆర్ కుమార్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారని రోజు ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న పౌష్టిక ఆహారం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఆర్‌విఎస లక్ష్మి, గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, బిజెపి నాయ కులు సింగిలిదేవి సత్తిరాజు, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, టిడిపి నాయకులు కొమ్ముల కన్నబాబు, యళ్ళ జగదీష్, పల్లా గోపి, కురందాసు అప్పలరాజు, ఇళ్ల అప్పారావు, వెలుగుల నాని, అలాగే ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాలకు చెందిన అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు సబ్ రిజిస్టర్‌గా డేనియల్

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు సబ్ రిజిస్టర్‌గా దానియల్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన పిఠాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ దానియల్‌ని దస్తావేజు లేకర్లు మర్యాదపూర్వకంగా అభినందించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన సబ్ రిజిస్టర్ సుబ్బారెడ్డి తుని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి బదిలీ పై వెళ్లారు.